చిన్నప్పటి నుంచి తండ్రితో ఇంగ్లీషు సినిమాలు చూడటం అలవాటయ్యింది రాధాకృష్ణకు. ఏదో చిన్నపిల్లవాడని తండ్రి మొదట్లో ఆ ప్రభావం ఎంతవరకు దారి తీస్తుందో పెద్దగా పట్టించుకోలేదు.

పైగా. ఏదో చిన్నపిల్లవాడని అందరితో పాటు నవ్వి ఊరుకునేవాడు.

అయితే రాధాకృష్ణకు పదమూడు. పద్నాలుగు ఏళ్ళు రాగానే అతని మాటలు శృతిమించి రాగాన పడ్డాయి.

ఏ సిటీ బసెక్కినా అందరు ఆడపిల్లల్ని వయసుతో నిమిత్తం లేకుండా పలకరించేవాడు! వాళ్ళ ప్రక్కన ఎలాగో ఇరికి కూర్చునేవాడు! వాళ్ళతో జోక్స్ మాట్లాడేవాడు. రకరకాల కబుర్లు చెప్పి "మీరు అచ్చం సోఫియా లారెన్స్‌లా వున్నారు" అనేవాడు టీనేజ్‌లోని ఆడపిల్లల్ని.

కాలమిదాటని కథ



# మగసిరి...

—ఎం.జి. సౌజన్య

ఒక్కోసారి కాస్త అందంగా ఉన్న ఆడపిల్లల్ని. "బస్ట్‌లైన్ కాస్త పెంచుకుంటే మీరు అందాల పోటీలో ఫస్ట్ వస్తారు! మొన్న మిస్ ఇండియాగా వచ్చిన అమ్మాయి అచ్చం ఇంగ్లీషు నటి మార్లిన్ మన్రోలా వుంది. ఆమెను చూసి మిమ్మల్ని చూస్తే ఆమే మీరనుకుంటారు!" అంటూ పొగిడేవాడు.

తండ్రి ఈ గోల భరించలేక రాధాకృష్ణను ఒక మనస్తత్వ శాస్త్రవేత్త దగ్గర చూపాడు. ఆయన విషయమంతా తెలిసి "ఇంగ్లీషు సినిమాల ప్రభావమే ఇది! మీ వాడికి ఓ నెలపాటు అచ్చం తెలుగు సినిమాలు చూపండి! అదే మందు!" అన్నాడు. రాధాకృష్ణ తండ్రి ఆ మాట పాటించాలని ఒక తెలుగు సినిమా చూపి ఇంటికి తీసుకొస్తుండగా "చూశావా నాన్నా! ఆ కండెక్టర్ అంత మందితో అలా పోట్లాడుతూ నెగ్గుకొస్తున్నాడంటే అతని మగసిరికి దాసోహం అనాల్సి వస్తుంది!" అన్నాడు.

తండ్రికి మతిపోయింది.


తలనొప్పి లెన్నెన్నో



చికిత్స ఒకటి!

అనాసిన్

దీన్లో బాధనివారణశక్తి ఎక్కువగా ఉంది

వెంటనే ఉపశమనం యివ్వడం కోసం అనాసిన్‌లో, ప్రపంచమంతటా డాక్టర్లు ఎక్కువగా సిఫార్సు చేసే బాధానివారక ఔషధాలు మరింత ఎక్కువగా ఉన్నాయి.

తలనొప్పి, జలుబు, పడిశెం, ఫ్లూ, నడుం నొప్పి, కండరాల నొప్పి, పంటి నొప్పి, వీటికోసం చాలా బాగా పనిచేస్తుంది.

కేవలం అనాసిన్ పైనే విశ్వాసం ఉంచండి.

ఇప్పుడు సురక్షితమైన ఫాయిల్ ప్యాకింగ్‌లో.




భారతదేశపు ఎక్కువ జనప్రియమైన నొప్పి నివారించే ఔషధం.

* Licensed user of T.M.: Geoffrey Manners & Co.Ltd. GM-1-83 TL